www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified


గౌరవ సంపాదకులు
ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు
ఉపకులపతి (FAC)

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 | సంచిక : 22 | 27-02-2023 | పుటలు : 4



సిడిసి డీన్ గా ఉత్తర్వులు అందజేస్తున్న వీసీ

## సిడిసి డీన్‌గా ఆచార్య కె.శ్రీరమేశ్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ గా ఆచార్య కె.శ్రీరమేశ్ ను నియమిస్తూ వీసీ ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు ఉత్తర్వులు జారీ చేసారు. యూనివర్సిటీ వీసీ కార్యాలయంలో డీన్ గా ఆచార్య కె.శ్రీరమేశ్ కు ఉత్తర్వులు అందజేసి వీసీ వివరాలను తెలియజేసారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబంధించిన యూనివర్సిటీ కాలేజ్ డవలప్మెంట్ కౌన్సిల్ ఎంతో కీలక పాత్రను పోషిస్తుందని తెలిపారు. సిడిసి డీన్ గా ఆచార్య కె.శ్రీరమేష్ చక్కని సేవలను అందించాలని తెలియజేసారు. సిడిసి డీన్ తో పాటు తాడేపల్లిగూడెం క్యాంపస్ ప్రిన్సిపాల్ గా అదనపు బాధ్యతలను నిర్వహిస్తారని అన్నారు. సిడిసి డీన్ గా ఇప్పటి వరకు సమర్థవంతమైన సేవలందించిన డా.పి.వెంకటేశ్వరావును వీసీ అభినందించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్ అభినందనలు తెలియజేసారు.

## డా.ఎం.గోపాలకృష్ణకు నన్నయ వీసీ అభినందనలు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు విద్యాకళాశాల సహాయ ఆచార్యులు డా.ఎం.గోపాలకృష్ణను అభినందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తెలుగు అకాడమి ఆధ్వర్యంలో మారిన సిలబస్ ఆధారంగా మొదటి సారిగా అధికారక బిఈడీ పాఠ్య పుస్తకాలను ముద్రించిందని దీనిలో ఐదు పాఠ్య పుస్తకాలలో రచయితగా ఉండటం హర్షనీయమని అన్నారు. భౌతికశాస్త్ర బోధన పద్దతులు 1,3 సెమిస్టర్స్, తెలుగు మరియు ఇంగ్లీష్ మధ్యమాలలో ముద్రించిన పుస్తకాలు, సైకాలజి అభ్యసన మదింపు పాఠ్యపుస్తక రచయితగా వ్యవహరించారని అభినందించారు. ఈ సందర్భంగా డా.ఎం.గోపాలకృష్ణ మాట్లాడుతూ ఐదు పుస్తకాలలో రచయితగా ఉండటం చాలా ఆనందంగా ఉందన్నారు. వీటిలో కొన్ని పాఠ్యపుస్తకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఆవిష్కరించారని చెప్పారు. ఈ పుస్తకాల నుండి టిఇటి, సి.టిఇటి, డి.ఎస్సీ మొదలగు పోటీ పరీక్షలకు ప్రశ్నలు వస్తాయని తెలియజేసారు. వీసీ ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు తో పాటు రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఆచార్య కె.ఎస్.రమేష్, ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, విభ్యాగాధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

## నన్నయలో ఘనంగా మాతృభాష దినోత్సవం


**21.02.23 (మీడియాసెల్)**

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజ్ తెలుగుశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలుగుశాఖాధిపతి డా.వి.ఎన్.డి.వరప్రసాద్ సభ్యాక్షులుగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ హాజరై ఉపన్యసించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ మాతృభాషలో మాట్లాడటం చిన్న చూపుగా భావించకూడదని అన్నారు. మాతృభాషలో మాట్లాడితే ఎంతో అందంగా ఉంటుందని, ఆనందంగా మాట్లాడగలమని చెప్పారు. మాతృభాషలో పరిజ్ఞానాన్ని ప్రతీ ఒక్కరు కలిగి ఉండాలన్నారు. మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని, గ్రంథాలు మాతృభాషలో ముద్రించాలని యూజీసీ తెలియజేసిన విషయాలను ప్రస్తావించారు. మాతృభాష ఔన్నత్యాన్ని చాటిచెప్పె విధంగా ప్రతీ ఒక్కరు కంకణంకట్టుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.టేకి మాట్లాడుతూ సందర్భాలను బట్టి, అవసరాలను బట్టి ఆయా భాషలు నేర్చుకుంటామని, కానీ మాతృభాష మాధుర్యాన్ని మర్చిపోకూడదని తెలియజేసారు. మాతృభాషలో పట్టు ఉన్న వారికి ఇతరు భాషలను నేర్చుకోవాడం సులభతరమని పెర్కొన్నారు. తెలుగుశాఖాధిపతి డా.కె.వి.ఎన్.డి.వరప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ శు భాకాంక్షలను తెలియజేసారు. తల్లిదండ్రులు మాతృభాషలోని మాధుర్యాన్ని పిల్లలకు అలవాటు చేయాలన్నారు. తెలుగుశాఖ సహాయాచార్య డా.తలారివాసు మాట్లాడుతూ ప్రాథమిక విద్యను తన మాతృభాషలో నేర్చుకోగలిగితే ప్రశ్నించే అలవాటు, అవగాహన వస్తుందన్నారు. మాతృభాషలో పెరిగిన పిల్లలు, పాఠశాలలోకి వెళ్ళే సరికి పరభాషలో విద్యను నేర్చుకోవడం కష్టతరమని చెప్పారు. బంగ్లా భాష కోసం ఎంత కృషి చేసారో గుర్తుచేసుకోవాలన్నారు. పరిశోధక విద్యార్థి మాల్యాద్రి తెలుగు భాషలోని విశిష్టతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్

## సంపాదకీయం




# శాస్త్ర విజ్ఞానం

మానవుడు ముఖ్యంగా ఆలోచనపరుడు. ఏది మంచి, ఏది సత్యం, ఏది సరైనది,కానిది అతనికి తెలుసు. ఒక ప్రక్క శాస్త్రం. మరో ప్రక్క ప్రకృతి రెండూ అతనికి సరిగ్గా, శాస్త్రీయంగా ఆలోచించే శక్తీ, శిక్షణనిచ్చాయి. ప్రకృతిలోనే కార్యకారణత పనిచేస్తుంది.భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతుందని అందువలన రాత్రీ పగలు ఏర్పడ్డాయని ప్రకృతిని పరిశీలించి తెలుసుకున్నాడు. ఇలాంటి ప్రకృతి నియమాలే శాస్త్రీయ పద్ధతిని నేర్పించాయి. శాస్త్రీయ విజ్ఞానం పెరిగేకొద్దీ ఆలోచన పెరిగింది. గుక్క త్రిప్పుకోలేనిది మానవ ప్రగతి. నిరంతర జ్ఞానాన్వేషణే మనిషి కర్తవ్యమైంది. ఇంక సాధించలేనిదేముంది. మనిషి దీక్ష వహించి నిరంతరము ఎన్నో సాధిస్తూనే ఉన్నాడు.

మానవ జీవన విధానాన్ని సైన్స్ ఎంతగా మార్చిందో దాని సహాయంతో మనిషి ఎంత అభివృద్ధి చెందాడో వైజ్ఞానిక ఆవిష్కరణలే తెలియజేస్తున్నాయి. అగాధంలో నిలిచి ఆకాశాన్ని ఆక్రమించే అవకాశం కోసం చూస్తూ ఉంటాడు మానవుడు. ఎంత విచిత్రమైన ఆశ.

మానవుడు ఎన్నో ఆవిష్కరణలు జరిపి ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక శాస్త్ర యుగాన్ని ఆవిర్భవింపజేశాడు. దీనితో పరమాణుశాస్త్రం, రోదసీయానం, మొదలైన విశేషాలతో అపూర్వమైన ఆధునిక యుగం ఆవిర్భవించింది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆధునిక ప్రపంచ నిర్మాత... విజ్ఞాన శాస్త్రం!

హృదయ భవనంలో నుంచి వచ్చే ఆలోచనల్ని సాకారం చేస్తూ అద్భుతమైన పిడికిలితో మానవుడు భౌతిక,రసాయన శాస్త్రాలు,గణితం, ఖగోళ,జీవ, మనోవిజ్ఞాన శాస్త్రాల్లో సాధించిన ఘనవిజయాలు మానవ వికాస గతిలో గొప్ప అధ్యాయాన్ని సృష్టించాయి. అంధ విశ్వాసాలు, దురభిప్రాయాలు, పక్షపాత ధోరణి మొదలైన వాటిపై స్వేచ్ఛగా విమర్శన చేసే ధోరణి గెలుపు పొందటమే విజ్ఞాన శాస్త్రం యొక్క చరిత్ర అయింది.విశేషమైన ఈ మానవ ప్రయత్నం కాల్పనిక భౌతిక రంగాల్లో గొప్ప ఫలితాలను సాధించి పెట్టింది. పుష్కలమైన ఆవిష్కరణలతో మనం నివసిస్తున్న ప్రపంచ స్వరూపమే మారిపోయింది.

సైన్స్ అనేది ఒక అద్దం.ఆ అద్దంలో మనం అద్భుత దృశ్యాలని చూస్తున్నాం అంటారు సైంటిస్టులు. మానవుని నిరంతర శ్రమ, ప్రకృతి మీద ఆధిపత్యం సంపాదించటానికి పడిన తపన, తన జీవనాన్ని సుఖవంతం చేసుకోవాలన్న తాపత్రయం విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి బాటలు వేసింది. అగ్ని నుంచి అణుశక్తి వరకు, చక్రం నుంచి చంద్రమండలం వరకు, పాలపుంత నుంచి జీవకణపు అంతర్చిత్రం ఆవిష్కరణ వరకు ఎన్ని మలుపులో! వాటి వెనుక మానవుడు మేధోపరంగా పడిన కఠోర పరిశ్రమ ఎంతో! అనాటి నుంచి ఈనాటి వరకు మానవునికి ప్రపంచమొక పద్మవ్యూహం. విజ్ఞానమొక తీరని దాహం. ప్రతిరోజు ప్రపంచంలో ఎక్కడో ఒకచోట నూతన ఆవిష్కరణలు వెలువడుతూనే ఉన్నాయి. నేటి శాస్త్ర విజ్ఞాన బహుళ అంతస్థుల దివ్య సౌధానికి ప్రాచీన కాలంలోనే పటిష్టమైన పునాదులు ఏర్పడ్డాయి. ప్రాచీనుల అన్వేషణ బాటలో ప్రకృతి అంశాలపై తలెత్తిన ప్రశ్నలకు సమాధానాలు రాబట్టే క్రమంలో విజ్ఞాన శాస్త్రం శాఖోపశాఖలుగా విస్తరించింది. వర్ధిల్లుతుంది.

ఏ విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణ అయినా సమాజాభివృద్ధి కోసమే. ప్రతి ఆవిష్కరణ మానవ జీవితాన్ని మరింత మెరుగుపరుచుకోవడం కోసమే. సామాజిక హితమైన శాస్త్ర విజ్ఞాన లక్ష్యం ఒక మతం కోసమో, జాతి కోసమో విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణలు జరగలేదు. మానవ ప్రశాంత జీవనానికి ఆవిష్కరణలు తోడుపడేవిగా ఉంటూ ధర్మ మార్గంలో నడవడం జరిగితేనే ప్రపంచ శాంతి లభిస్తుంది. జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ సందర్భంలో... ఆకాశంలో, సముద్రంలో నీలిరంగుకు కారణాలు, నక్షత్రాల విశేషాలు తన పరిశోధనలతో శాస్త్రీయంగా నిరూపించి 1930 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ద్వారా తెలిపిన సర్ సి.వి.రామన్ ని తలుచుకుంటూ విజ్ఞాన శాస్త్ర అన్వేషణలు విశ్వశ్రేయస్సుకు ఉపయోగపడాలని, లోక కళ్యాణానికి ఆధారం కావాలని ఆశిద్దాం!!

# సాహిత్యం.. సామాజిక ప్రతిరూపం

**24.02.23 (మీడియాసెల్)**

సాహిత్యం సమాజంలో వివిధ అంశాలను ప్రతిబింబిస్తుందని దాని ద్వారా సమాజ చరిత్ర తెలుసుకోవచ్చునని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. కాకినాడలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. వి.అనంతలక్ష్మి అధ్యక్షతన ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగిన జాతీయ సదస్సును శుక్రవారం జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోస్ట్ కొలోనియల్







ఇండియన్ ఫిక్షన్ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ సాహిత్యంలోని పాత్రలు సమకాలీన సమాజాన్ని అనుసరిస్తూ ఉంటాయన్నారు. ఆంగ్ల సాహిత్యంలో వలస వాదానంతరం వెలువడిన కథలు, నవలలు మానవీయతను వెలికితీస్తాయన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆచార్యులు పి. విశ్వనాథరావు వలసవాదానంతర సాహిత్యం - సమాజం కోసమే కాక వలస పాలనకు ముందున్న సంస్కృతి, సాహిత్యం పై 'డి కోలోనైజేషన్' గురించి కూడా మాట్లాడుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల నిర్వహిస్తున్న కోర్సులు, అభివృద్ధిని వివరించారు. సదస్సు కన్వీనర్ పి. సంజోత అంశం ప్రాముఖ్యాన్ని వివరించారు. వివిధ ప్రాంతాల నుండి 50 మంది అధ్యాపకులు పలు అంశాలపై పత్ర సమర్పణ చేశారు. సదస్సు ప్రత్యేక సంచికను ముఖ్య అతిథి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పరిశోధకులు పాల్గొన్నారు.

## సైకాలజీ పుస్తకాల్ని బహుకరించిన విద్యార్థి



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, డిపార్ట్మెంట్ ఆఫ్ సైకాలజీ పూర్వ విద్యార్థి జి.వర్మ అబ్నార్మల్ సైకాలజీ పుస్తకాల్ని డిపార్ట్మెంట్ కు బహుకరించారు. కోర్స్ కోఆర్డినేటర్ డా.నారాయణ నక్కిన, డా.పడాల రాజశేఖర్, డా.సి హెచ్.భవాని పుస్తకాల్ని స్వీకరించి వర్మను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రేరణగా తీసుకుని పూర్వ విద్యార్థులు విభాగాభివృద్ధికి కృషి చేయాలన్నారు. పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకంగా విభాగాలకు విలువైన పుస్తకాలను బహుకరించడం ద్వారా తర్వాత వచ్చే విద్యార్థులకు ఆ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

## మంచిమాట




## ఎన్.ఐ.టి స్టార్ట్ అప్‌లో ఫార్మసీ విద్యార్థులు






ఆంధ్రప్రదేశ్ ఎన్.ఐ.టి నిర్వహించిన స్టార్ట్ అప్ ఎక్స్పో కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం ప్రాంగణం ఫార్మసీ విభాగం నాలుగో సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కోసం ఫార్మసీ విద్యార్థిని లంకా దేవి మొక్కల ఎరువుగా ఉపయోగించే పదార్థాల మిశ్రమం అయిన బయో కంపోస్ట్ పిట్ ఆధారంగా తన వ్యాపార ఆలోచనను వ్యక్తం చేసారు. ఇది సాధారణంగా మొక్కలు మరియు ఆహార వ్యర్థాలను కుళ్ళిపోవడం, సేంద్రీయ పదార్థాలు మరియు ఎరువును రీసైక్లింగ్ చేయడం ద్వారా తయారు చేయబడుతుంది.ఫలితంగా మిశ్రమం మొక్కల పోషకాలలో సమృద్ధిగా ఉంటుంది మరియు నేల సంతానోత్పత్తిని మెరుగుపరుస్తుంది. ఈ నేపథ్యంలో ఫార్మసీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఎం.రమేష్, కె. ప్రియాంక రెడ్డి, శాంతి స్వరూప్‌లు దేవి ఆధ్వర్యంలో బయోకంపోస్ట్ పిట్‌ను రూపొందించి స్టార్టప్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఆమె ఆలోచనను భారతీయ, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థల సమాఖ్య ప్రశంసించింది. అలానే దేవి ని మరియు ఆమె బృందాన్ని ఫార్మసీ కోర్స్ కోఆర్డినేటర్ డా. హీరా బట్టు, ఫ్యాకల్టీ సభ్యులు కె. నిత్యానందన్ రెడ్డి, శ్రీమతి ఎస్. లిఖిత మరియు శ్రీమతి అరుణ అభినందించారు. ఫార్మసీ విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తున్న క్యాంపస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీరమేష్‌కి ఫార్మసీ విద్యార్థులు మరియు అధ్యాపకులందరూ ధన్యవాదాలు తెలియజేసారు.



## ప్రతిభా వాణి

# జాతీయ సైన్స్ దినోత్సవం

## సర్ సి.వి రామన్



**సముద్రం** నీలిరంగులో ఎందుకు ఉంటుంది? ఆకాశం నీలంరంగులో ఉండడానికి కారణం ఏమిటి? పగటిపూట మనకు నక్షత్రాలు ఎందుకు కనపడవు? ఇలాంటి ప్రశ్నలకు సర్ సి.వి.రామన్ తన పరిశోధనలతో శాస్త్రీయంగా నిరూపించి 'రామన్ ఎఫెక్ట్' కనిపెట్టిన ఫిబ్రవరి 28న మనం జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

తమిళనాడులోని తిరుచినాపల్లిలో 1888 నవంబర్ 7న చంద్రశేఖర్ అయ్యార్, పార్వతి అమ్మల్ దంపతులకు చంద్రశేఖర్ వెంకటరామన్ జన్మించారు. ఈయన తండ్రి ఏబీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేయడం వల్ల రామన్ బాల్యం,విద్యాభ్యాసం అంత విశాఖపట్నంలోనే జరిగింది. బాల్యం నుంచి రామన్ కి పుస్తకాలు చదవడం, ప్రయోగాలు చేయడమంటే అమితాశక్తి.ఇంట్లో దొరికే చిన్నచిన్న పరికరాలతో ఏవేవో ప్రయోగాలు చేసేవారు. ఓసారి చిన్నప్పుడు తీగను ఉపయోగించి విద్యుత్ డైనమో చేయగలిగాడు. చదువులో స్కాలర్షిప్లు,

బహుమానాలు అందుకొని 11 ఏళ్లకే ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించి,14 ఏళ్లకే బి.ఎ ఇంగ్లీష్ ,ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించారు.

తర్వాత ఎంఏ ఫిజిక్స్ లో చేరి సోనోమీటర్,కటకాలు, పట్టకాలుతో సొంతంగా ప్రయోగాలు చేసి కొత్త విషయాలు తెలుసుకునేవాడు.

కేవలం 17 ఏళ్లకే కాంతికి సంబంధించి తాను పరిశోధించిన ప్రయోగాలతో లండన్ లోని ఓ సైన్స్ పత్రిక అయిన 'ఫిలసాఫికల్ మ్యాగజైన్' కు పరిశోధన పత్రాన్ని పంపించారు. అది చదివిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త లార్డ్ ర్యాలీ అతనిని లండన్ కు పరిశోధనలకు రమ్మని ఆహ్వానిస్తూ ఈ బాలుని వయసు తెలియక ప్రొఫెసర్ అని సంబోధించారు.

ఆ తర్వాత మనదేశంలో పరిశోధనలకు సదుపాయాలు లేకపోవడంతో 'ఇండియన్ ఫైనాన్షియల్ సివిల్ సర్వీసెస్' నిర్వహించే పోటీ పరీక్షల్లో దేశంలోనే మొదటి వ్యక్తిగా నిలిచి కోల్కతాలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ గా విధుల్లో చేరారు. అప్పటికి రామన్ వయసు కేవలం 19 ఏళ్ళే.

ఆ రోజుల్లో రూ.1100 జీతాన్ని ఇచ్చే హెూదా గల బ్రిటిష్ ఉద్యోగాన్ని వదులుకొని సైన్స్ ప్రయోగాలపై మక్కువతో కేవలం రూ.600 జీతం వచ్చే ప్రొఫెసర్ గా చేరారు.

1921 సం.లో తాను అధ్యయనం చేసిన సంగీత పరికరాల శబ్దరహస్యంపై లండన్ లో ఉపన్యాసాలు ఇచ్చారు. కేవలం ఇటువంటి అంశాలతో రాయల్ సొసైటీ సభ్యుడు కావాలనుకుంటున్నావా అని ఓ వ్యక్తి చేసిన వెటకారంతో ఆయనలో పట్టుదల మరింత పెరిగింది.

తర్వాత సముద్రం నీరు నీలి రంగులో ఎందుకు ఉంటుంది? అనే అంశంపై రామన్ చేసిన ప్రయోగం ఓ సంచలనం.ఈ అంశం అనేక అద్భుతాలకు వేదికగా నిలిచింది.లండన్ నుంచి తిరుగు ప్రయాణంలో ఓడలో వస్తున్నప్పుడు ఆకాశం, సముద్రం నీరు రెండింటికి నీలిరంగు ఉండడం ఆయన్ని ఆలోచింపజేసింది.

ఆకాశం నీలిరంగులో ఉంటుంది కాబట్టి సముద్రం నీరు నీలిరంగులో ఎందుకు ఉంటుంది? అనే విషయాన్ని నిరూపించాలనుకున్నారు. సముద్రజలంలోని అణువులు సూర్యకాంతిని వివిధ వర్ణాలుగా వివిధ దశల్లో వెదజల్లుతాయి.

నీలిరంగు కిరణాలు మాత్రం ఎక్కువ లోతుకు చొచ్చుకుపోయి ప్రతిఫలిస్తాయి.అందువల్ల సముద్రం నీలిరంగులో ఉంటుందని రామన్ నిరూపించారు.ఇందులో భాగంగా చేసిన 'రామన్ ఎఫెక్ట్' కి 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు. ఈ అవార్డు పొందిన మొదటి భారతీయునిగా,మొదటి ఆసియా ఖండ వ్యక్తిగా రామన్ నిలిచారు.

అదునాతనమైన పరికరాలు లేకపోయినా తన ఆలోచనకు తన ప్రయోగాలతోనే జవాబు ఇచ్చారు.సూర్యుడి నుంచి వెలువడే తెలుపురంగు కాంతి వాయువు అణువులపై పడితే ఆ అణువులు తన ప్రయాణ దిశను మార్చుకుంటాయని తన పరిశోధనల ద్వారా నిరూపించారు.దీని ద్వారా వస్తువుపై కాంతికిరణం పడితే అవి పరావర్తనం చెందుతాయని 1930 ఫిబ్రవరి 28న తన రామన్ ఎఫెక్ట్ ద్వారా నిరూపించిన సందర్భంగా ఫిబ్రవరి 28 ను 'జాతీయ సైన్స్ దినోత్సవం' గా జరుపుకుంటున్నాము.

కేవలం 200 రూపాయలు కూడా ఖర్చు చేయని పరికరాలతో ఈ విషయ నిరూపణ జరగడం అద్భుతమని ప్రపంచ శాస్త్రవేత్తలంతా రామన్ ను అభినందించారు.

ఎంతో ప్రతిభాసాలిగా గుర్తింపు పొందిన రామన్ కు 1924 లో 'ఇంగ్లాండ్ రాయల్ సొసైటీ సభ్యత్వం', 1928లో 'సర్' బిరుదు, 1929లో 'నైట్ హుడ్'అవార్డు,1930లో 'నోబెల్ బహుమతి', 1947లో 'ఫ్రాంక్లిన్ మెడల్',1954లో 'భారతరత్న',1957లో 'లెనిన్ అవార్డు' వంటి ఎన్నో బహుమానాలు, సత్కారాలు దేశ విదేశాల్లో అందుకోవడం జరిగింది.

"సైన్స్ నా మతం..దానినే జీవితాంతం ఆరాధిస్తా" అని చెప్పి తుదిశ్వాస వరకు ప్రయోగాలతోనే గడిపిన నిత్య అన్వేషకుడు సరి సి.వి.రామన్.

ఎటువంటి సదుపాయాల లేని ఆ రోజుల్లో భారతదేశ ఖ్యాతిని తన ప్రయోగాల ద్వారా విదేశాలకు వ్యాపింపజేసిన సర్ సి.వి. రామన్ అడుగుజాడల్లో నేటి విద్యార్థులు, మేధావులు నడవాలని ఆకాంక్ష.

**- బి.సుశాంత్ కుమార్**

# సాఫ్ట్ మూన్ లైటింగ్‌పై చర్చ





ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ బిట్ క్లబ్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్‌లో మూన్‌లైటింగ్ అనే అంశంపై చర్చను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సి.ఎస్.ఇ విభాగాధిపతి డా. బి కెజియరాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిట్ క్లబ్ కార్యక్రమాలను ప్రశంసించారు. క్లబ్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవాలని ఆమె కోరారు. డి. దాసు, క్లబ్ కోఆర్డినేటర్ విద్యార్థుల నుండి వినూత్న ఆలోచనలను స్వాగతించారు. తద్వారా ఈవెంట్లను నిర్వహించవచ్చునని విద్యార్థులను అభినందించారు. డా.డి.అప్పల రాజు, ఎస్అండ్ హెచ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు సిఎస్ఇ డిపార్ట్మెంట్ శ్రీమతి ఎ.ఎం.శిరీష అసిస్టెంట్ ప్రొఫెసర్ ఈవెంట్ కు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 130 మంది విద్యార్థులు హాజరయ్యారు. డిబేట్‌లో 26 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాభ్యాస్ వికాస ప్రోగ్రామ్‌లో నన్నయ విద్యాకళాశాల


విద్యాభ్యాస్ ప్రోగ్రామ్‌లో హాజరైన విద్యార్థులతో అధ్యాపకులు

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా కేరళ రాష్ట్రానికి చెందిన విద్యాభ్యాస్ వికాసకేంద్రం వారు ఆన్ లైన్ సదస్సు నిర్వహించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఈ సదస్సులో ఒక్కోక్క రాష్ట్రం నుండి ఒక్కో కళాశాల విద్యార్థులు హాజరై తమ మాతృభాష ఔన్నత్యాలను తెలియజేసారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎంపిక కావడంతో విద్యా కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఈ ఆన్లైన్ కార్యక్రమంలో హాజరై తెలుగుభాష విశిష్టతను పాటల రూపంలో తెలియజేసారు. తెలుగు భాషలోని ప్రత్యేకతను చక్కగా వివరించిన విద్యార్థులను నిర్వహకులు అభినందించారు. విద్యాభ్యాస్ వికాసకేంద్రం వారు నలుగురు విద్యార్థులకు త్వరలో సర్టిఫికెట్టులను అందజేయనున్నారు. మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగుభాష ఔన్నత్యాన్ని చక్కగా ప్రదర్శించిన విద్యార్థులను వీసీ ఆచార్య జి.వి.ఆర్.ప్రసాదరాజు, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, కోర్సు కోఆర్డినేటర్ డా.వి.రామకృష్ణ, అధ్యాపకులు డా.ఆర్.సాంబశివరావు, డా.ఎం.గోపాలకృష్ణ, డా.జి.ఎలీషాబాబు, డా.జె.రాజమణి, డా.ఎన్.సుజాత, డా.ఆర్.ఎస్.వరహాలదొర, డా.కె.రాజరాజేశ్వరిదేవి అభినందించారు.

# బ్లాక్ చైన్ టెక్నాలజీపై గెస్ట్ లెక్చర్




ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో బ్లాక్ చైన్ టెక్నాలజీపై అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించింది. రిసోర్స్ పర్సన్ డాక్టర్ పిల్లి ఇమ్మాన్యుయేల్ శుభకర్, అసోసియేట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్, ఎం.ఎన్.ఐటి జైపూర్. బ్లాక్‌కు సంబంధించిన ప్రాథమిక అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. బ్లాక్ చైన్‌లో వివిధ రకాల ఉపయోగాలపై ఆయన విశదీకరించారు. మైనింగ్ అల్గారిథమ్‌లపై ఆయన సంక్షిప్త గమనిక ఇచ్చారు. బ్లాక్ చైన్ టెక్నాలజీ విద్యార్థులకు ఆశాజనకమైన రంగమని ఆయన హామీ ఇచ్చారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో అకడమిక్ ఉత్సాహాన్ని పెంపొందించడానికి సహాయపడతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ వి. పెర్సిస్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డా.బి.కెజియారాణి తెలియజేసారు.

# దత్తత గ్రామాల్లో ఇంజనీరింగ్ కార్యక్రమాలు



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఉన్నత్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో డా.వి.పెర్సిస్ సమన్వయకర్తగా పరిసర ప్రాంతాల్లోని ఐదు గ్రామాలను దత్తత తీసుకున్నారు. దత్తత గ్రామాల్లో ఒకటైన రాజానగరంలో సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం పలు కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాస రచన, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలు మరియు బృంద చర్చలతో సహా ఈవెంట్‌లు. మొదటి సంవత్సరం బీ.టెక్ విద్యార్థులందరూ పాఠశాల విద్యార్థుల కోసం కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లలో ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగం కోర్స్ కోఆర్డినేటర్ డా.జి.కీర్తి మరిటా బహుమతులు అందజేశారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కామేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగం కృషిని డా. వి పెర్సిస్ అభినందించారు. డా. జి వెంకటరావు, ఎం. బాల కృష్ణ, డి రాంబాబు, బిబి అహ్మద్ అలీబాబా కార్యక్రమాలు నిర్వహించారు.




# ఎకనామిక్స్ ఫ్రెషర్స్ పార్టీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ ఆధ్వర్యంలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీని ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విభాగధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# మ్యాథమెటిక్స్ ఫ్రెషర్స్ పార్టీ

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఆధ్వర్యంలో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఘనంగా ఫ్రెషర్స్ పార్టీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్యూర్ మాథ్స్, అప్లైడ్ మ్యాథ్స్ విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు అందరు పాల్గొన్నారు.













ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in